నేటి దినపత్రిక

# సూర్య

15వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 6 ఆగస్టు 2022 : పేజీలు 8


## బస్సు, ద్విచక్రవాహనం ఢీ : ఇద్దరు మృతి




**బి.కొత్తకోట, మేజర్ న్యూస్:** బి కొత్తకోట మండలం, కోటావురు పంచాయతీ, ఎర్రమద్దువారిపల్లి సమీపంలో మదనపల్లి నుండి కదిరికి వెళ్తున్న బస్సు ద్విచక్ర వాహనం ఎదురుగా ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న సత్యసాయి జిల్లా కదిరికి చెందిన కుల్లాయప్ప(63) సంఘటనా స్థలంలో మృతి చెందారు. వారి బంధువు మస్తాన్ బి(43) తీవ్రంగా గాయ పడింది. ఘటన స్థలానికి హుటాహుటిన ఎస్సై రామ్మోహన్,హెడ్ కానిస్టేబుల్ రవీంద్రనాయక్ చేరుకొని, గాయపడిన బాధితురాలును పోలీసు వాహనంలో మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని, మృతదేహా లను పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

## అమృత్ సరోవర్ పథకం గ్రామాలకు వరం : కలెక్టర్

**రామాపురం, మేజర్ న్యూస్:** చెరువుల పునరుద్ధరణకు చేపట్టిన అమృత్ సరోవర్ పథకం గ్రామాలకు వరం లాంటిదని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. శుక్రవారం రామాపురం మండలం, సుద్ధమల్ల పంచాయ తీ ఓబుల్ రెడ్డి కుంటలో అమృత్ సరోవర్ పథకం కింద చేపడుతున్న కుంట అభివృద్ధి, సుందరీ కరణ పనులను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఓబుల్ రెడ్డి కుంట ఎన్ని ఎకరాలు, నీటి నిల్వ ఎంత తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని కుంటలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలతో పనిచేసిన వేతనాలు త్వరగా వస్తున్నాయి లేదా కుంటను అభివృద్ధి చేయ డం వల్ల లాభం ఉందా లేదా వంటి వివరాల ను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమృతంతో నీటిని పోలుస్తూ వర్షపు నీటిని ఓడిసి పట్టుకొని నిల్వ చేయటం అనేది ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమన్నా రు. చెరువుల సుందరీకరణ, అభివృద్ధి అడుగులు పడుతున్నాయన్నారు. అస్తవ్యస్తం గా, పిచ్చి మొక్కలతో రూపు కోల్పోయిన చెరువుల అభివృద్ధికి అమృత్ సరోవర్ పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వీకారం చుట్టాయి అన్నారు. అందులో భాగంగా చెరువులో కట్ట ప్రాంతం చేరుకొని కట్టపటిష్టతను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చెరువులో పూడిక తీసి, కట్టలు పటిష్టం చేసి

2 లో





ప్రతి కుటుంబానికి మేలు చేయడమే

## ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం..

– గడప గడపకూ మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే మేడా

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** వచ్చేసార్వత్రిక ఎన్నికలలో కూడా మరోసారి జగన్ మోహనరెడ్డే ముఖ్యమంత్రి అవుతారని శాసనసభ్యులు మేడా మల్లికార్జున్ రెడ్డి అన్నారు. సుండుపల్లె మండ లం పెదినేనికాలువ పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జడ్పీ చైర్మన్ అమరనాథ రెడ్డితో కలిసి కొనసాగించారు. ఈ సందర్భం గా మేడా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మేలు చేయడమే

2 లో

## పారదర్శకంగా జగన్ మోహన్ రెడ్డి పాలన

– ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి టౌన్‌,మేజర్ న్యూస్:** జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శు క్రవారం రాయచోటి పట్టణం 19 వ సచివా లయ వార్డు పరిధిలోని కొత్తపేట పిండి, మిషన్, కందకం, గాలివీడు మార్గంలోని వీధు లు, నూతన పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతాల లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమా న్ని నిర్వహించారు.ప్రతి వీధిలోని ప్రతి గడప కూ శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ప్రజా సమస్యలు ఆరా తీయడంతో పాటు ప్రభుత్వం నుండి అందు తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందు తున్నాయన్నారు . మరింత మెరుగైన పాలన సాగించేందుకు, ప్రజా సనస్యలును తెలుసు కుని వాటి సత్వర పరిష్కారానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టామ న్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల ను సీఎం జగన్ మూడేళ్ళ కాలంలో తొంభై ఐదు శాతానికి పైగా సీఎం జగన్ నెరవేర్చా రన్నారు.కరోన వంటి విపత్కర పరిస్థితుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా, చెప్పిన సమయానికి ముందుగానే సంక్షేమ ఫలాలను అందిస్తున్నా రన్నారు.అర్హతే ప్రామాణికంగా, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలను సీఎం జగన్ అం దిస్తున్నారన్నారు. ఆదర్శంగా, పారదర్శకంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతోందన్నారు. పేదలు, మహిళలు, బడుగు, బలహీన



2 లో

మానవ వనరుల సద్వినియోగంతోనే

## దేశాభివృద్ధి సాధ్యం..

– విముక్త సంచార, సెమీ సంచార కుల సంఘాల అభివృద్ధి, సంక్షేమ మండలి”

జాతీయ సభ్యులు (దక్షిణ రాష్ట్రాలు) తుర్కా నరసింహ

– ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాలకు సంతృప్త స్థాయిలో సంక్షేమ ఫలాలు : జిల్లా కలెక్టర్

**కడప బ్యూరో మేజర్ న్యూస్:** దేశం అంటే మట్టికాదు.. మనుషులు.. అన్న నిజాన్ని నొక్కి చెబు తూ.. సమాజంలో మానవ వనరులను సక్రమంగా సద్వినియోగించుకునేలా చర్యలు

2 లో



# అరటిలో అంతర పంటలు



**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండల పరిధిలోని అంబకపల్లి గ్రామంలో తిమ్మన్న అనే రైతు రెండు ఎకరాల అరటి పొలము సాగు చేస్తుండగా అందులో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భూమిని 365 రోజులు పంటలతో కప్పి ఉంచడం పద్ధతులు ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చునని అరటి దీర్ఘకాలము పంట కాబట్టి అరటి లో ఆదాయం వచ్చే సరికి ఏడాది కాలం పడుతుంది కాబట్టి మధ్యలో అదనపు ఆదాయం గా కూరగాయల పంటలు టమోటా, మిరప,బంతి, అలసంద,పొలం చుట్టూ కంది అవిశ ఆముదం పెట్టుకోవడం వలన ప్రధాన పంట పెట్టుబడిని తగ్గించి అదనపు ఆదాయం గా పొందవచ్చుని తిమ్మన్న కు తెలియజేసి అన్ని రకాల పంటలు ఆయనతో పెట్టించడం జరిగింది.అదే విధంగా గ్రామంలో ఉన్న అందరూ రైతులు కూడా తెలియజేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమములో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ వెంకటప్ప, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ బాదుల్లా బీ, రైతు తిమ్మన్న పాల్గొన్నారు.

# కోటలో ఆగస్టు 15 వేడుకలకు చురుగ్గా పనులు



**సిద్దవటం మేజర్ న్యూస్ :** సిద్దవటం కోటలో ఆగస్టు 15 వేడుకలు నిర్వహించేందుకు పనులు చురుగ్గా జరుగుతున్నట్లు జిల్లా పురాతత్వ సర్వేక్షణా అధికారి రాజా యోగేష్ తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం మట్లి రాజుల కోటలో శుక్రవారం జరుగుతున్న పిల్లర్ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు అజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా చారిత్రాత్మక కట్టడాలలో ఆగస్టు 15 వేడుకలు నిర్వహించాల్సిందిగా ఆదేశాలు వచ్చాయాన్నారు. ఈ మేరకు కోటలో ఒక అడుగు ఫుట్టర్, 6 అడుగుల పిల్లర్ ను ఏర్పాటు చేసి పిల్లర్ పై 45 అడుగుల పోల్ ను ఏర్పాటు చేయనున్నామన్నారు. పోలుకు 12 అడుగుల వెడల్పు, 8 అడుగులు ఎత్తు కలిగిన జాతీయ జెండాను ఎగుర వేస్తామని ఆయన తెలిపారు.

# వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

## 11 కేసులు నమోదు - సిద్దవటం ఎస్సై తులసీ నాగ ప్రసాద్

**సిద్దవటం మేజర్ న్యూస్:** వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని వాహనాల తనిఖీలో 11 కేసులు నమోదు చేసినట్లు సిద్దవటం ఎస్సై తులసీ నాగ ప్రసాద్ తెలిపారు. మండలంలోని భాకరాపేట హైవేలో శుక్రవారం వాహనాలు తనిఖీ చేశామన్నారు. వాహనాల తనిఖీలో 11 కేసులు నమోదు చేసి రూ.3850 జరిమానా విధించామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదన్నారు. ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని హెల్మెట్ లేకుంటే జరిమానా విధిస్తామన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పరిమితికి మించి అధిక లోడుతో వెళ్లే వాహనదారులపై జరిమానా విధించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.



# మానవ వనరుల సద్వినియోగంతోనే దేశాభివృద్ధి సాధ్యం..

**(మొదటి పేజీ తరువాయి)**

చేపడితేనే.. దేశ అభివృద్ధి సాధ్యం అవుతుందని.. "విముక్త సంచార, సెమీ సంచార కుల సంఘాల అభివృద్ధి, సంక్షేమ మండలి" జాతీయ సభ్యులు (దక్షిణ రాష్ట్రాలు) తుర్కా నరసింహ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో.. జిల్లాలో "విముక్త సంచార, సెమీ సంచార కుల (ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాలు) సంఘాలకు చెందిన ప్రజలకు సామాజిక న్యాయం, సాధికారిక - సమస్యల పరిష్కారం" అనే అంశంపై... సంబందిత జిల్లా అధికారులతో విముక్త సంచార, సెమీ సంచార కుల సంఘాల అభివృద్ధి, సంక్షేమ మండలి" జాతీయ సభ్యులు (దక్షిణ రాష్ట్రాలు) తుర్కా నరసింహ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తుర్కా నరసింహ ముఖ్య అతిథిగా హాజరు కాగా.. గౌరవాధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు ఏఎస్పీ పూజిత, డిఆర్వో రామ్మోహన్, ఆర్డీవో ధర్మాచంద్రా రెడ్డి, ఎస్సి, ఎస్టీ కార్పొరేషన్ ఈడి డా. సి.హెచ్. వెంకట సుబ్బయ్య, డిఇఓ దేవరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. తుర్కా నరసింహ మాట్లాడుతూ.. దేశం అంటే మట్టికాదు.. దేశం అంటే మనుషులు అన్న నిజాన్ని గుర్తు చేశారు. సమాజంలో మానవ వనరులను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటేనే దేశం సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం "జాతీయ విముక్త సంచార, సెమీ సంచార కుల సంఘాల అభివృద్ధి, సంక్షేమ మండలి" ద్వారా ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాల్లో ఇంకనూ వెనకబడిన కులాల సామాజిక ఆర్థిక అభివృద్ధికి, సాధికారత కోసం కృషి చేయడం జరుగుతోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగుతున్నాయన్నారు. కడప జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల అమలు ఆంతృప్త స్థాయిలో ఉన్నాయని, జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు జాతీయ వృద్ధి రేటును పెంచేలా ఉన్నాయన్నారు. విద్య, ఉపాధి, మానవ వనరుల అభివృద్ధిలో జిల్లా కలెక్టర్ ఆలోచనా విధానం మరింత ప్రోత్సాహకంగా ఉందని ప్రశంసించారు. అనంతరం వెనుకబడిన, బలహీన వర్గాలకు మానవ వనరుల సద్వినియోగంతోనే దేశాభివృద్ధి సాధ్యం అనే అంశంపై... జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. స్థానికంగా మానవ వనరులను పటిష్టం చేయడానికి అవసరమైన చర్యలను, సలహాలను ఆయన స్వీకరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజల సంక్షేమం కోసం.. కేంద్ర ప్రభుత్వం అమలు చేసున్న అన్ని పథకాలను.. జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతోందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా.. సంచార కులాల ప్రజలకు అన్ని రకాలుగా సంక్షేమ ఫలాలను అందజేస్తోంద న్నారు. విద్య, వైద్యం, సంక్షేమంకు పెద్దపీట వేసిన రాష్ట్ర ప్రభుత్వం "నాడు నేడు" పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి.. పుస్తకాలతో పాటు.. "జగనన్న విద్యా కానుక" ద్వారా పాఠశాల విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రి, యూనిఫామ్, షూ, బెల్టు తదితర వస్తువులతో కూడిన కిట్ అందించడం జరుగుతోందన్నారు. ఇందులో బడుగు బలహీనవర్గాల చెందిన పిల్లలు ఎక్కువ మొత్తంలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నామినేటెడ్ పోస్టుల నియామ కంలో ఎస్సి, ఎస్టీ, బీసీలకు 50% రిజర్వేషన్ కేటాయించడం జరిగిం దని.. వారికి 100% న్యాయం జరిగేలా.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పదవులను కట్టబెట్టారన్నారు. రాష్ట్రంలో వివిధ కార్పొరేష న్లను ఏర్పాటు చేసి వేర్వేరుగా బడ్జెట్ ను కూడా కేటాయించడం జరిగింద న్నారు. ఆయా కార్పొరేషన్లకు సంబంధించి ఛైర్మెన్, మెంబ ర్లను నియమించడం లోను.. రాజ్యాంగ రిజర్వేషన్ ప్రకారం సామా జిక, రాజకీయ న్యాయం చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్సి, ఎస్టీ కార్పొరేషన్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.హెచ్.వెంకట సుబ్బయ్య, బీసీ వెల్ఫేర్ అధికారి బ్రహ్మం, ఎస్.ఎస్.ఏ. పివో ప్రభాకర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అమృత్ సరోవర్ పథకం గ్రామాలకు వరం : కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**

, నీటిని నిల్వ చేయడం వల్ల భూగర్భ జలమట్టం పెంచాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. తద్వారా పశువులకు త్రాగునీరు, ప్రజలకు త్రాగు, సాగుకు నీటి కొరత నివారించవచ్చున్నారు. ఈ కుంటలో ఆగస్టు 15న ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులను ఆహ్వానించి జాతీయ జెండా ఆవిష్కరించేందుకు, కుంట దగ్గర ఆ ఏర్పాటు పనులను ముమ్మరం చేయాలని డ్వామా పిడిను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అందులో భాగంగా ఓబుల్ రెడ్డి కుంట దగ్గర ఆగస్టు 15న జాతీయ జెండా ఎగరవేసేందుకు సిద్ధం చేసిన స్థూపమును పరిశీలించి జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఓబుల్ రెడ్డి కుంట కట్ట ప్రాంతంలో జిల్లా కలెక్టర్ కొబ్బరి మొక్కను నాటి నీళ్ళు



పోశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శివప్రసాద్, తహసీల్దార్ సత్యానందం, ఎపిడి వెంకటరమణారెడ్డి, ఏపిఓ సురేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి మేలు చేయడమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం..

**(మొదటి పేజీ తరువాయి)**

జగన్ లక్ష్యం అని అన్నారు. ప్రతి గడపకి సంక్షేమ ఫలాలను నేరుగా అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. జగన్ లాంటి ముఖ్య మంత్రి ఉండటం రాష్ట్ర ప్రజల అదృష్టంగా ఆయన అభివర్ణించారు. గ్రామం లోని ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబాలకు అందిన లబ్దిని వివరించారు. అదే క్రమంలో గ్రామంలో పలువురితో మాట్లాడగా నీళ్ల సమస్య ఉందని శాసనసభ్యులు,జడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లా రు. తక్షణం వారు స్పందిస్తూ త్వరలో సమస్య పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ సచివాల యంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహించి,ప్రజలకు అందుబాటులో ఉండాలని,ఎటువంటి సమస్యలు ఉన్న తక్షణం తీర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లె ఎంపీపీ రాజమ్మ ,రహీమాన్ ఖాన్, అజంతమ్మ, రామస్వామిరెడ్డి, నాగేంద్ర, రఫీక్, సుండుపల్లె జెడ్పిటిసి ఇస్మాయిల్, సర్పంచ్ షరీఫ్, శ్రీనివాసులు, సింగల్ విండో మధుసూదన్ రెడ్డి,మంత్రి శివారెడ్డి, కో ఆప్షన్ కలీం, ప్రభుత్వ అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది,గ్రామ వలంటీర్లు, సుండుపల్లె మండల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా జగన్ మోహన్ రెడ్డి పాలన

**(మొదటి పేజీ తరువాయి)**

వర్గాల ప్రజలకు పెద్దపీట వేయడంజరుగుతోందన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాష,కౌన్సిలర్లు కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, ఫయాజ్ అహమ్మద్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, గౌస్ ఖాన్, గువ్వల బుజ్జిబాబు, జానం రవీంద్ర యాదవ్, అయ్యవారు రెడ్డి, గంగిరెడ్డి, నాగేం ద్ర, ఎంఈఓ వెంకటేష్ నాయక్, మున్సిపల్ డిఈ సుధాకర్ నాయక్, ఏఈ కృష్ణారెడ్డి, ఆర్ఐ మల్లికార్జున పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో నూతన పెన్షన్లు పంపిణీ



**ఖాజీపేట మేజర్ న్యూస్:** ఖాజీపేటలోని చెమళ్లపల్లి సచివాలయం పరిధిలో నూతనంగా ఎనిమిది పెన్షన్లు మంజూరు అయ్యాయి అందులో భాగంగా నాలుగు డప్పు కళాకారుల పెన్షన్ లు రెండు వృద్ధాప్య పెన్షన్లు ఒక వితంతు పెన్షన్ ఒక వికలాంగుల పెన్షన్ లు మంజూరు అయ్యాయి. ఈ పెన్షన్ లు చెమళ్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ముళ్లపాక.బుజ్జి సచివాలయం కార్యదర్శి శ్రీనివాసులు వెల్ఫేర్ అసిస్టెంట్ చిన్నమస్తాన్ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గిరిధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నూతన పెన్షన్ లను పెన్షనర్లకు పంపిణీ చేశారు అనంతరం చెమళ్లపల్లి సర్పంచ్ ముల్లపాక.బుజ్జి మాట్లాడుతూ చెమళ్లపల్లి పంచాయతీ వ్యాప్తంగా ఎనిమిది పెన్షన్లు మంజూరు అయ్యాయని వాటిని ఆయా గ్రామ పంచాయతీల్లో పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. చెమళ్లపల్లి పంచాయతీలో ఈ పెన్షన్లు మంజూరు కావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. అనంతరం చెమళ్లపల్లి సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ చిన్న మస్తాన్ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై వస్తున్న ఆరోపణలు ఎవ్వరూ నమ్మవద్దని ఆయన ప్రజల మనిషి అని నిరంతరం ఆయన ప్రజల శ్రేయస్సు కోరే వ్యక్తి తన తండ్రి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి లాగే ప్రజలకు సేవ చేయడంలో ఏమాత్రం తీసిపోడని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు నూతన పెన్షనర్ లు పాల్గొన్నారు

# రెవెన్యూ అవినీతిపై రిలే నిరాహార దీక్షలు..



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని మహబూబ్ నగర్ అగ్నిమాపకేంద్రం పక్కన నీతి అయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ అండ్ కరప్షన్ మరియు హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల మండలంలోని రెవెన్యూ అవినీతిపై రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ పొలం సర్వే నెంబర్ 1263 ,1008/2%వా% వీటితోపాటు మరికొన్ని సర్వే నెంబర్లు ఉన్నాయని వారన్నారు. ఈ మండలంలో అనేక భూములలో అవకతవకలు జరిగాయని వాటిలో అక్రమ నిర్మాణాలు తక్షణమే తొలగించాలని వారు డిమాండ్ చేశారు.. లేనియెడల ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్టి మహిళా చైర్మన్ రామలక్ష్మ తదితరులు పాల్గొన్నారు..

# పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి ఈకేవైసీ తప్పనిసరి

**సిద్దవటం మేజర్ న్యూస్:** పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి సంభందించిన డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కావాలంటే ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.రమేష్ రెడ్డి తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్థాయిలో వ్యవసాయ సలహా మండలి సమావేశం రైతు భరోసా కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధించిన 12వ విడత డబ్బులు రైతుల ఖాతాలకి జమ కావాలంటే తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. రైతులు ఈకేవైసీ చేయించుకోకపోతే వారికి ఈ పథకము వర్తించదన్నారు. కావున ప్రతి ఒక్క పీఎం కిసాన్ లబ్దిదారులు ఈనెల 10వ తేదీ లోపల సిఎస్సీ సెంటర్ నందు లేదా రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని రైతులకు సూచిస్తున్నామన్నారు. అంతేకాకుండా పంటల సాగు



వివరాలు మరియు ఈ పంట నమోదు ప్రాముఖ్యత గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, వ్యవసాయ సలహా మండలి కమిటీ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలు తగ్గించాలి..

**కడప బ్యూరో మేజర్‌న్యూస్:** జిల్లా కాంగ్రెస్ కమిటీ. ఆధ్వర్యంలో కడప కొత్త కలెక్టరేట్ ఎదురుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసనగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లెం. విజయ భాస్కర్ మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెట్రోలు, డీజల్, వంట గ్యాస్, జిఎస్టి, నిత్యావసర ధరలు, మరి నిరుద్యోగ సమస్య, అధిక భారం లతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు కోట్లాది రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నుండి దోచుకుంటున్నారు, ప్రతి పేదవాడి పై అధిక ధరల బాదుడు లు. మోపి ప్రజలకు కన్నీళ్లు తెప్పించుచున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ పెంచుతుంటే. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ఎందుకు ప్రశ్నించలేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బిజెపి కి తొత్తుగా మారిపోయారు అన్నారు. తన స్వప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజలను బలిపశువులు గా చేశారని మాట్లాడారు. రాష్ట్రంలో నవరత్నాలు తప్ప ఎటువంటి సంక్షేమ అభివృద్ధి జరగలేదన్నారు. అలాగే బిజెపి ప్రభుత్వం నిరుద్యోగ




సమస్య అధికమైంది అన్నారు ఇప్పటివరకు ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. ఒక ఉద్యోగమైనా ఇచ్చారా అన్నారు ఉన్న ప్రభుత్వ సంస్థలు అన్ని ప్రైవేటు పరం చేశారని అన్నారు. జిఎస్టి పన్నుల పేరుతో దేశ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి అధిక ధరలు తగ్గించి ప్రజలకు మంచి పాలన అందించాలని కోరారు ధరలను తగ్గించకపోతే. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో బీజేపీకి వైసీపీకి గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా తెలిపారు. రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమవుతుందని రేపు రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయమని అలాగే ఈ దేశానికి మంచి పాలన అందించగలరని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర నాయకులు. జోడు నాగరాజు, ఆ రిపుల్లా, అలీ ఖాన్, విజయ్ కుమార్, కుల్లాయప్ప, గొర్ల శ్రీనివాసులు, అయ్యవారు, నా సీర్ అలీఖాన్, ఆనందరావు, మైద్దీన్, సురేష్, రాము, గౌరీ, సంతోషమ్మ, సత్యం అన్వర్ బుడిగి శీను పాల్గొన్నారు.

# పోలవరంకు పొగ, అమరావతికి అగ్గిపెట్టిన జగన్

**- ఇలాంటి పాలన మనకు అవసరమా..?**

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదినారాయణ రెడ్డి**

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పోలవరానికి పొగ అమరావతికి అగ్గిపెట్టడని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు చదిపురాళ్ల ఆదినారాయణ రెడ్డి విమర్శించారు ఆగస్టు రెండున తిరుపతిలో ప్రారంభమైన బీజేవైఎం ఆధ్వర్యంలో యువ సంఘర్షణ యాత్ర శుక్రవారం రాత్రికి ప్రొద్దుటూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జగన్ తన ప్రజా సంకల్ప యాత్రలో యువతకు రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తానని అధికారం చేపట్టి మూడేళ్లయిన ఉద్యోగాలు ఎక్కడ కల్పించాడో స్పష్టం చేయాలన్నారు కడప జిల్లా యువత ఉపాధి కోసం స్టీల్ ఫ్యాక్టరీ నిర్మిస్తానన్న ముఖ్యమంత్రి అడ్రస్ ఎక్కడ అని ప్రశ్నించారు. భవన కార్మికులకు ఉపాధి కల్పించడంలో విఫలమైన ప్రభుత్వం మనకు అవసరమా అని ప్రశ్నించారు రాష్ట్రంలో స్వయంగా ముఖ్యమం త్రి సారా అమ్మడం లేదా అని దుయ్యబట్టారు. ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన ఎర్రచందనాన్ని తరలించలేదని జగన్ ప్రశ్నించారు. పెంచి దోచుకున్న ప్రభుత్వం ఇంకా కొనసాగాలా అన్నారు. రాష్ట్రంలో గుంతల మయ మైన రోడ్లను మరమ్మత్తులు చేయలేక ప్రభుత్వం చదికుల పడిందని విమర్శించారు ఏపీకి జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టుకు ఒక పెట్టారని అమరావతికి అగ్గి పెట్టారని ఆయన విమర్శించారు. ఇలాంటి అరాచకమైన దౌర్జన్యకరమైన పాలన కు చరమగీతం పాడా



ల్సిన అవసరం ఉందన్నారు. మార్కెట్ ను తొలగించి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు ఎలాంటి నిర్మాణాన్ని చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేసే బాధ్యత బిజెపి బిజెవైఎం చేపట్టిందన్నారు. దౌర్జన్యాలు మహిళలకు రక్షణ ధరలు నియంత్రించాలంటే రాష్ట్రంలో మోడీ పాలన రావాలన్నారు తిరుపతిలో ప్రారంభమైన యువ సంఘర్షణ యాత్ర మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ స్థానిక కూరగాయల మార్కెట్ ను తొలగించి సుమారు 300 మంది కుటుంబాలను రోడ్డున పడవేసిన ఎమ్మెల్యే గుణపాఠం చెప్పాలన్నారు 350 పడకలు పైనున్న ప్రభుత్వ ఆసుపత్రికి మెడికల్ కాలేజీ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినా జగన్ పులివెందులలో ఏర్పాటు చేయడం ప్రొద్దుటూరు ప్రజలను మోసం చేయడమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక అధికార పక్ష నాయకుల ఆగడాలను అరాచకాలను ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు పి సుబ్రహ్మణ్యం, గురప్ప,తు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వరి హత్యాన్మరణంపై విచారణ జరిపించాలి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిన్న కుమార్తె ఉమామహేశ్వరి హత్యాన్మరణం అనుమానాస్పదమని దీనిపై విచారణ జరిపించాలని పులివెందుల మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశం లో మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఉమామహేశ్వరి మరణం చాలా బాధాకరమైన విషయమని ఆమె మృతికి సంతాపం మరియు కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నామని అదేవిధంగా ఉమామహేశ్వరి కుటుంబానికి న్యాయం జరగాలంటే సిబిఐ చేత పూర్తి విచారణ జరిగి దోషులను శిక్షించే విధంగా న్యాయం జరగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉభయ రాష్ట్రాల నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓ రసూల్, స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు నూరుల్లా, కో ఆప్షన్ నెంబర్ సమీవుల, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# కంటి చూపు జీవితానికి వెలుగు : జడ్పీ చైర్మన్



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** కంటి చూపు జీవితానికి వెలుగునిస్తుందని జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి అన్నారు.సుండుపల్లె మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలలో కడపలోని ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా స్వరూప రాణి ఆధ్వర్యంలో మండల ప్రజల కోసం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకేపాటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి సునీల్ నాయక్ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 'ఆజాది కా అమృత్ మహోత్సవ్'..



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని కృష్ణశారద కళాశాలలో చైర్మన్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో "ఆజాది కా అమృత్ మహోత్సవ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం "ఆజాది కా అమృత్ మహోత్సవ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా దేశ ప్రజలంతా ఆగస్టు 2 నుంచి 15 వరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా కృష్ణ శారద కళాశాలలో ఆగస్టు 2 నుండి 15 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు స్వతంత్ర సమరయోధుల గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. మన భారత దేశంలో ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారంటే కారణం ఎందరో స్వాతంత్ర సమరయోధులు చేసిన కృషి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 15 వరకు నిర్వహించి విద్యార్థులకు ఆటల పోటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు బహుమతులు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేశామని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హతే ప్రామాణికంగా పెన్షన్ల పంపిణీ - చింతల

**కలికిరి మేజర్ న్యూస్ :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వెల్లడించారు. శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డ్ నందు 397 మందికి నూతన పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం పింఛన్లను పంపిణీ చేస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వంలో పింఛన్లను ఒకటవ తేదీన ఇంటి వద్దకే వాలంటీర్లు తీసుకువచ్చి ఇస్తున్నారని పేర్కొన్నారు. కరోన కష్టకాలంలో కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేసిన ఘనత మన జగనన్నదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బరకం రవికుమార్రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, మండల ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజ లోక వర్ధన్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి వి హరి, మండల కోఆప్షన్ మెంబర్ రిజ్వాన , నాయకులు సతీష్ రెడ్డి, రత్నశేఖర్రెడ్డి, శివాజీ, మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, సర్పంచ్లు రెడ్డి వారి వెంకట్ రెడ్డి , గంగయ్య, రియాజ్, బాబురెడ్డి, ఎంపీడీవో గంగయ్య, తహశీల్దార్ భాగ్యలత, మైనార్టీ యువనాయకుడు వేంపల్లి ఫయాజ్, వేంపల్లి బావాజీ, మధు రెడ్డి మహేందర్ రెడ్డి, నూర్ మహమ్మద్, వివిధ శాఖల మండల అధికారులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామచంద్రరెడ్డి

# రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు పోరాటం



**చెన్నూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర భవిష్యత్తు కోసం భాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకునిగా ప్రతి సమస్యపైన చంద్రబాబు నాయుడు పోరాటం చేస్తున్నారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ పేర్కొన్నారు. ఏబీ ఎన్ ఎండీ వేమూరి రాధ కృష్ణను తిట్టడంతో గోరంట్ల మాధవ్ తప్పు చేశాడని ప్రజలకు అర్థం అయ్యిందని మన్సూర్ అక్బర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక కార్యక్రమాలపైన ఆధారాలతో సహ వేమూరి రాధా కృష్ణ రాస్తున్నారని కోపంతో ఆయనను ఇష్టం వచ్చి నట్లు తిట్టడం చాలా అన్యాయమని ఖండిం చారు. అదేస్థాయిలో ఆధారాలతో సహ వేమూరి రాధాకృష్ణ తన పత్రిక,మీడియా ద్వారా ప్రజలను చైతన్యం చేస్తున్నారన్నారు. సమాధానం చెప్పలేక ప్రభుత్వం సలహా దారులు, మంత్రులు, ఎదురు దాడి చేస్తున్నార న్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అడ్డంగా ఆడియో వీడియోలతో దొరుకితే, చంద్రబాబు, వేమూరి రాధా కృష్ణ మీద పత్రికల,మీడియా సంస్థల మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు ఇది ఎంతవరకు న్యాయం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అన్ని పత్రికా, మీడియాలకు స్వేచ్ఛ కల్పించి భద్రత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ. అసభ్యకరంగా మాట్లాడిన అంబటి రాంబాబు,అవంతి శ్రీనివాస్,ఎంపీ గోరంట్ల మాధవ్ ల పైన చర్యలు తీసుకొని చట్టాన్ని గౌరవించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు దస్తగిరి పాల్గొన్నారు.

# 8,9,10 తేదీల్లో మైదుకూరులో ఏఐఎస్ఎఫ్ జిల్లా స్థాయి వర్క్ షాప్



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఈనెల 8,9,10 తేదీల్లో మైదుకూరు నగరమందు జరిగే ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చెయ్యాలని, కడప ఏఐఎస్ఎఫ్ సమితి ఆధ్వర్యంలో స్థానికి నగరంలోని సమి తి కార్యాలయంలో నగర కార్యదర్శి వలసిగాం డ్ల సుబ్బరాయుడు కారపత్రాల్ని విడుదల చెయ్యటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమరశీల ఉద్యమాల సారథి, భారత విద్యార్థి లోకానికి స్ఫూర్తిని, చైతన్యాన్ని కలిగించి సంఘటిత శక్తిగా ముందుకు నడిపించే చోదక శక్తిగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అని వారు అన్నారు. అదేవిధంగా నేడు కేంద్రంలో రాష్ట్రంలో నూతన విద్యా విధానం పేరుతో 3, 4, 5, తరగతులను హై స్కూల్స్ నందు విలీనం చేసి వేలాది పాఠశాలలను మూసివేస్తున్నారని, అలాగే విద్యా దీవెన వసతి దీవెన పథకాలను పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయకపో వడం వలన కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బం దులకు గురి చేస్తున్నాయని ,పీజీ విద్యార్థులకు రావాల్సి పథకాలాన్ని నిలిపివేయడానికి జీవో నెంబర్ 77ను తీసుకొచ్చారని ఆయన అన్నా రు. అలాగే 2017 -22నిధులు ఇప్పటిదాకా విడుదల చేయలేదని, 235,000 ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి జాబ్ క్యాలెండర్ పేరుతో 10,143 ఉద్యోగాలను ప్రకటించి సంవత్స రం గడిచిన ఇప్పటిదాకా నోటిఫికేషన్ ఇవ్వలే దని టీచర్ పోస్టులు భర్తీ చేయలేదని దీని కారణంగానే పాఠశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పడిపోయిందని వారు రాష్ట్ర ప్రభుత్వా న్నీ దుయ్యబట్టారు.అలాగే ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన ఫీజు నెంబర్స్ మెం ట్ పథకం జగన్ పుణ్యమా అని అటకెక్కిం దని, మూడు విద్యాసంవత్సరాలు పూర్తికావ స్తున్న నేటికీ రాష్ట్రంలోని విద్యార్థుల కు అందరికీ విద్యా వైద్యం ఉపాధి అవకా శాలు కల్పించాలని రాజ్యాంగంలో వ్రాసుకున్న కూ డా వైసిపి ప్రభుత్వం దీనికి భిన్నంగా వ్యవహ రిస్తుందని ఆయన అన్నారు . అదేవిధంగా జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులకు అడ్డుకట్ట వేసేవారు లేరని ఎన్నిసార్లు అధికారులు ప్రభుత్వానికి చెప్పినా పెడచెవిన పెడుతున్నా రని ఆయన వాపోయారు అసలే కరువు ఆపై రాష్ట్ర విభజన పరిశ్రమల మూత పనులు లేక ప్రజలు అల్లాడుతుంటే వచ్చిన సంపాదనతో డొనేషన్లకే సరిపోతుందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారని ఫీజులు దోపిడీని అరికట్టాలని వచ్చిన జీవో జీవోలన్నీ డీఈఓ ఆర్జె డి ల కార్యాలయం లో చెత్తబుట్టలను ఆశ్రయిస్తున్నాయని వారన్నారు. ఈ నేపథ్యంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా స్థాయి వర్క్ షాప్ 2022 ఆగస్టు 8, 9, 10 తేదీలలో మైదుకూరులో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి నగరంలోని ప్రతి విద్యార్థి పాల్గొని జయప్రదం చెయ్యాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కోశాధికారి వెంకటేష్,నగర నాయకులు కృష్ణ,పుట్టు తదితరులు పాల్గొన్నారు.

# అరటి సాగుపై అవగాహన కార్యక్రమాలు..

**పులివెందుల మేజర్న్యూస్:** అరటిలో సిగటోక ఆకుపచ్చ తెగులు మరియు అరటి ఎగుమతులపై ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లపుడిపల్లిలోని రైతు భరోసా కేంద్రం లో రైతాంగానికి అరటి సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల అరటి పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త శ్రీమతి సుశీల మాట్లాడుతూ అరటిలో సిగటొక ఆకుపచ్చ తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు వాటి నివారణకు తీసుకోనవలసినటువంటి చర్యల గురించి మరియు అరటిని విదేశాలకు ఎగుమతి చేసుకునే దానికి తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి రైతాంగానికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి రాఘవేంద్రారెడ్డి దేశాయ్ కంపెనీ ప్రతినిధులు మహేష్, మిదిలేష్, హనుమంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కోసం వికలాంగులకు రుణాలు

**-రుణాలకై దివ్యాంగుల జాతీయ ఆర్థికాభివృద్ధి సంస్థకు దరఖాస్తు చేసుకోండి.**

**పులివెందుల మేజర్ న్యూస్:** జాతీయ వికలాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ సహకారంతో , జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ దివ్యాంగులు ఉపాధి కొరకై రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికి రెడ్డి రఘునాథ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ ఆర్థికాభివృద్ధి సంస్థ అందించే రుణాలలో , లక్ష రూపాయల లోపు రుణంపై కనీసం 5 సంవత్సరాల సర్వీసు గల ప్రభుత్వ ఉద్యోగి హామీ ( స్యూరిటీ) ఇవ్వవలసిన ఉంటుందని, లక్ష నుండి 5 లక్షల లోపు రుణం మంజూరు కై, 10 సంవత్సరాల పైన సర్వీస్ గల ప్రభుత్వ ఉద్యోగి జమీను అవసరం ఉంటుందని, లేనిపక్షంలో లబ్ధిదారుని యొక్క ఆస్తులను తనఖా పెట్టి రుణాలు పొందవచ్చునని, అలాగే లక్ష రూపాయల లోపు రుణానికి 5% వడ్డీతో మూడు సంవత్సరాల్లో మొత్తం చెల్లించవలసి ఉంటుందని , 5 లక్షల లోపు రుణానికి 6% వడ్డీతో 5 సంవత్సరాల లోపు ప్రభుత్వానికి తిరిగి చెల్లించవలసిన ఉంటుందని, 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు వయస్సు గల వికలాంగులు రుణాలకు దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన దివ్యాంగులు ఆగస్టు 16 లోగా దరఖాస్తులు పూర్తి చేయించి , హామీ పత్రాలు తయారు చేయించి , అవసర మైన అన్ని పత్రాలతో, ప్రాజెక్టు ప్రపోజల్ తో కడప కలెక్టరేట్లోని డి బ్లాక్ లో గల వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని, మరిన్ని వివరాలకు వికలాంగుల శాఖ 08562 244605 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.



# సంచార జాతుల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

**-దక్షిణ భారతదేశ సంచార జాతుల**
**అభివృద్ధి బోర్డ్ సభ్యుడు తురక నరసింహ**

**పులివెందుల మేజర్ న్యూస్:** సంచార జాతుల వారిని అభివృద్ధి చేసేందుకు అధికారులు సహకరించాలని భారతదేశ సంచార జాతుల అభివృద్ధి సంక్షేమ బోర్డు సభ్యుడు తురక నరసింహ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సంచార జాతుల అభివృద్ధికి తీసుకుంటున్నటువంటి చర్యల గురించి సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం పులివెందుల పర్యటనలో భాగంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు ఇతర వైకాపా నాయకులతో కలిసి స్థానిక వెంకటప్ప మెమోరియల్ స్కూల్ నందు పర్యటించారు. అదేవిధంగా స్థానిక వైకాపా నాయకుడు మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి మరియు రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా పత్రికా మిత్రులతో మాట్లాడుతూ అనేక సంచార జాతులు నేటికీ పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోవటం బాధాకరమని వారిపట్ల మానవతా దృక్పథంతో కొనసాగాలని వారి అభివృద్ధికి దేశ ప్రధాని



గొప్ప సంకల్పంతో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని వారికి పూర్తిస్థాయిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ కిషోర్ ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆశీర్వదించండి

**రాయచోటి,మేజర్ న్యూస్ :**మార్చిలో జరగబోవు పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టుభద్రుల వైకాపా మద్దతు ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రా రెడ్డి కోరారు. శుక్రవారం రాయచోటి మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి తో పాటు వైసిపి మైనార్టీ నేత బేపారి మహమ్మద్ ఖాన్ ను కలిసి వారి మద్దతును కోరారు.అన్నమయ్య జిల్లా రాయచోటీ నియోజకవర్గంలోని పట్టభద్రులను పేరు పేరు న కలిసి వారి మద్దతు కోరుతున్నట్లు వారు వివరించారు.ఉమ్మడి కడప,కర్నూలు,అనంతపురం జిల్లాలోని వైకాపా ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను ,మేయర్ లు,మున్సిపల్ చైర్మన్ల తో పాటు ,జడ్పిటిసి సభ్యులను, ఎంపిపి లను,ఇతర వైకాపా నేతలను ఇప్పటికే ఒక మారు కలిసి తనను గెలిపించాల్సిందిగా అభ్యర్థించడం జరిగిందన్నారు.తాను పట్టు భద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికయితే నిరుద్యోగ,పట్టభద్రుల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన తండ్రి గారిని ఈ మూడు జిల్లాల పట్టభద్రుల గతంలో గెలిపించారని వారి వారసుడైన



నన్ను మార్చి నెలలో జరగబోవు ఎన్నికల్లో బారి మెజార్టీతో గెలిపించాలని విన్నవించారు.విద్యావంతుడు,కార్యసాదకుడు, సౌమ్యుడు అయిన వెన్నపూస రవీంద్రా రెడ్డిని అందరి సహకారంతో కచ్చితంగా గెలిపించి ఎమ్మెల్సీ గా చేస్తామని వైసిపి మైనార్టీ నేత బెపారి మహ్మద్ ఖాన్ చెప్పారు.

# మచ్చలేని నాయకుడు చంద్రబాబు లోకేష్

**-ఉమామహేశ్వరి మరణం పై దుష్ప్రచారలు చేస్తున్నా వైసీపీ పార్టీ నాయకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి**

**కడప బ్యూరో మేజర్ న్యూస్,:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లోకేష్ లో మచ్చలేని వ్యక్తులని వారికి సంబంధంలేని విషయాలను అంట కట్టడం వైసిపి నాయకులకు అలవాటైపోయిందని యువతరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. అమర్నాథ్ తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి జియావుద్దీన్ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాస పేట శివ అన్నారు. నందమూరి తారక రామారావు కుమార్తె ఉమామహేశ్వరీ మరణం పై దుష్ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదని ఆమె మరణానికి చంద్రబాబు నాయుడు లోకేష్ కారణమనివైసీపీ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడుగుర్రంపాటి దేవేంద్ర రెడ్డి మరియు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నందుకు వారందరిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కడప రెండవ పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ



న్యాయవాది గడ్డ గుర్రప్ప,ఎస్సి సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కొమ్మలపాటి , టి.ఎన్.ఎస్.ఎఫ్.నగర అధ్యక్షుడు సి.అనిల్, 1,వ,డివిజన్ ఇంచార్జ్ రామాంజనేయులు,మైనార్టీ నాయకులు బుకారి, ఎస్సి సెల్ నగర అధ్యక్షుడు ఇల్లూరు ఓబులేసు, టి.ఎన్.ఎస్.ఎఫ్. కడప సోషల్ మీడియా కోఆర్డినేటర్ విశ్వనాధ్,ఎస్సి సెల్ నగర కార్యదర్శి బిల్లా నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు

**ములకలచెరువు, మేజర్ న్యూస్,:** అన్నమయ్య జిల్లా,ములకలచెరువు మండలంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వేడుకలు వాడు వాడల ఘనంగా జరుపుకున్నారు. పాత ములకలచెరువులోని ఆలయంలో,సోంపాళ్లెంలోని చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో,పిటిఎం రోడ్ లోని కన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో, తంబళ్లపల్లి క్రాస్ లోని చౌడేశ్వరి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మరియు కొంత మంది ఇళ్లలోనే సాంప్రదాయ పద్ధతిలో వరలక్ష్మీ వ్రతం వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.వరలక్ష్మి వ్రతం సందర్భంగా పూల ధరలకు రెక్కలు వచ్చాయి.



# సింహాద్రిపురంలో వరలక్ష్మీ వ్రతం వేడుకలు

**సింహాద్రిపురం మేజర్ న్యూస్, :** శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రీ నిడివెలగల ఆంజనేయ స్వామి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతం ఘనంగా జరిగింది ఇందులో భాగంగాఉదయం నాలుగు గంటలకు మహా సంప్రోక్షణ గణపతి పూజ విశేష అభిషేకాలు ప్రాకారోత్సవం జరిగాయి తర్వాత శ్రీ వర మహాలక్ష్మి వ్రతం ముత్తైదువులచే జరగబడింది ఇందులో భాగంగా గురిజాల వెంకటపల్లి పులివెందుల హిమకుంట్ల అగ్రహారం సింహాద్రిపురం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు ముత్తయిదువులు తమ మొక్కులు తీర్చుకున్నారు కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి పాల్గొన్నారు పై విశేష పూజలన్ని ఆలయ ప్రధాన అర్చకుడు మధుసూదన రావు గారి నిర్వహించబడ్డాయి.



# కొత్త కరెంటు పోల్ లైన్ ఏర్పాటు

**వల్లూరు మేజర్ న్యూస్:** ఆదనిమ్మాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కరెంట్ ఫోల్ లైన్ మూడు కిలోమీటర్ల మేర కొత్త లైన్ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ ఇంది రెడ్డి స్వాతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో కరెంట్ లైన్ పెన్నానది అనుకొని ముళ్ళపదల్లో ఉండేదని వర్షాకాలం మొత్తం కరెంటు సమస్యలు ఎక్కువగా ఉండడంతో కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి దాదాపు మూడు కిలోమీటర్ల మేర కొత్త లైన్ మంజూరు చేశారని తెలిపారు. విద్యుత్ సమస్య వెంటనే పరిష్కరించినందుకు సర్పంచ్ స్వాతి ,గ్రామస్తులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ ఇంది రెడ్డి శంకర్ రెడ్డి. గ్రామ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాకపోకలకు అడ్డంగా నిలిచిన నీళ్లు

**-ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**చిన్నమండెం మేజర్ న్యూస్::** మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ లో గల శ్రీరామ్ నగర్ కాలనీ ప్రజలకు రాకపోగాలకు ఇటీవల కురిసిన వర్షాలకు చెరువుల నిలిచిన నీళ్లతో ఇబ్బంది పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. రాయచోటి మదనపల్లె రోడ్డు పరిసర ప్రాంతంలో శ్రీరామ్నగర్ కాలనీ అవే రోడ్డుపైన బస్ షెల్టర్ కు ఎదురుగా ఉన్న శ్రీరాంనగర్ కాలనీ శ్రీనివాసపురం రహదారి అయినా ఇటీవల కురిసిన వర్షాలకు నడుము లోతు నీళ్లతో ఆ దారిన పోవడానికి వాహనాలు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆ గ్రామస్తులు తెలిపారు అవే రోడ్డుకు ఉన్న తూములు మూసివేయడంతో అక్కడ వర్షం కురిసిన నీళ్లన్నీ ఆ తుమ్ముల గుండా పోకుండా అడ్డుగా ఉండడంతో గ్రామస్తులకు ఇలాంటి సమస్యలు వచ్చాయని వారు తెలిపారు అధికారులు కలగజేసుకొని ఆ నీటిని దోమల గుండా పోయేటట్టు చేస్తే రాకపోకలకు అంతరాయం ఉండదు అన్నట్టు తెలిపారు.



# గడప గడపలో ఘన స్వాగతం పలికిన వార్డు ప్రజలు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** అక్కలారా,... అమ్మలారా ఎలా ఉన్నారు... ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా.. అంటూ ఆత్మీయ పలుకరింపుతో గడప గడవన ఎమ్మెల్యే పర్యటన సాగుతోంది. పట్టణంలోని 5 వ వార్డు వై ఎం ఆర్ కాలనీ లోని గాయత్రి నగర్, సాయి నగర్, పలు విధలు ఆయన గడప గడపకు వైసీపీ ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటా పర్యటించారు. పట్టణంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ జగనన్న సంక్షేమ పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకు న్నారు. సమస్యలు ఏవైనా ఉంటే అక్కడికక్కడే పరిష్క రిస్తూ పట్టణంలో మురుగునీటి వ్యవస్థ. మంచినీరు, విద్యుద్దీపాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పట్టణం లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యతను కల్పించడం జరుగుతోంద న్నారు. పట్టణాభి వృద్ధికి ప్రజలు కూడా తమ సహాయ సహకారాలను అందిం చాలన్నారు. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు, లబ్దిదారుల కళ్ళలో ఆనందం, సంతృప్తి వ్యక్తం అవుతున్నా యన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా సచివాలయ, వాలంటరీ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చి ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల చెంతకే చేరవేస్తూ సువర్ణ పాలనను సాగిస్తున్నా మన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్దిపై ఆయన ఆరా తీశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అనతి కాలంలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేద ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, ఆయన ఆశయాలకు, ఆకాంక్షలకు



అనుగుణంగా ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో వెన్నంటి ఉంటానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరకూటి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, , గురు నాథ్ రెడ్డి,హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ద్వార్శల భాస్కర్ రెడ్డి,కాకర్ల నాగశేషారెడ్డి, , బంగారు మునిరెడ్డి, వరికూటి ఓబులరెడ్డి, వెలవలి నారాయణరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, బలరామిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, గరిసెపాటి లక్ష్మీదేవి, కళావతి, దేవి, సుబ్బారెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పాతకోట వంశీధర్ రెడ్డి, కమాల్ బాషా, చంద్రారెడ్డి మల్లికార్జున యాదవ్, అనిల్, రాయపురెడ్డి, థామస్, జిలాని, ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది వాలెంటర్లు , తదితరులు పాల్గొన్నారు.

---

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: ఏఐటీయూసీ

**-ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం**




**కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్:** ఏపీ బిల్డింగ్ అండ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కడప జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం కడప నగరంలోని హెూచిమెన్ భవన్ సిపిఐ ఆఫీసులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ కడప జిల్లా డిప్యూటీ సెక్రటరీ కేసి. బాదుల్లా, ఏపీ బిల్డింగ్ అండ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. మాట్లాడుతూ కడప జిల్లా లో భవన నిర్మాణ కార్మికులు 62 వేలు. రాష్ట్రంలో 20 లక్షల.60 వేల మంది. వరకు సంక్షేమ బోర్డు లో పేర్లు నమోదు కాబడి వున్నారు. భవన నిర్మాణ కార్మికులు గత సంవత్సరం కాలంగా ఇసుక సమస్య వల్ల కరోనా సమస్య వల్ల పనులు లేక ఉపాది కోల్పోయి కుటుంబాలు పూట గడవక దుర్భర జీవితాలను గడుపుతున్నారు అని అన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా ని కట్టడి చెయ్యాలని. డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు కుటుంబాలు పూట గడవక రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు గా 45 మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకొని మరణించడం జరిగిందన్నారు. వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. మూలిగే నక్క పై తాటికాయ పడ్డట్టు "అగమ్యగోచరంగా మారిపోయి. అటు ఇసుక కొరత –ఇటు కరోనా వల్ల ఆర్థికంగా చితికి పోయి భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను సంక్షేమ బోర్డు ద్వారా ఆదుకొవాలని. రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో లేబర్ ఆఫీస్ లలో ఖాలీగా వున్న అన్ని రకాల ఉద్యోగాలను భర్తీ చెయ్యాలని. భవన నిర్మాణ కార్మికులకు పెండింగులో ఉన్న క్లైయిమ్స్ అన్ని పరిష్కరించాలని. అన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుదామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం కడప జిల్లా ఆఫీస్ బేరర్స్ బి.రామాంజనేయులు, ఏసోబు చిన్న ఓబన్న, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

---

# 20 నుండి ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ మహా సభలు

**-మహాసభల కరపత్రాలు విడుదలలో సిపిఐ జిల్లా కార్యదర్శి జి.ఈశ్వరయ్య..**



**కడప కార్పోరేషన్ మేజర్ న్యూస్:** ఈనెల 20 వ తేదీ నుండి 22 వరకు ప్రొద్దుటూరులో జరుగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా 24వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జి.ఈశ్వరయ్య పేర్కొన్నారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో మహాసభల కరపత్రాలను జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నల్లధనం వెలికి తీత ఏడాదికి కోటి ఉద్యోగాల కల్పన అభివృద్ధి అంటూ ఉపన్యాసాలకే పరిమితమైందన్నారు. ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేకహొదా వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజి,పోలవరానికి నిధులు కేటాయించడంలో,కడప ఉక్కు ఏర్పాటులో కేంద్రం పూర్తి నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న,ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాన్ని రూపొందేలా ప్రొద్దుటూరులో ఆగస్టు 20,21,22 తేదీలల్లో మూడురోజుల పాటు జిల్లా మహా సభలు నిర్వహిస్తున్నామన్నారు. మహాసభల మొదటి రోజు ప్రొద్దుటూరులో ర్యాలీ, బహిరంగ రెండవ రోజు జిల్లా ప్రతినిధుల మహాసభ ఉంటుందన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ,రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జి.ఓబులేసు తదితర రాష్ట్ర నాయకులు మహాసభలకు ముఖ్య అతిథులుగా విచ్చేస్తారన్నారు. కడప జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన తొలినాళ్లలో ప్రొద్దుటూరు కేంద్రంగా అనేక ఉద్యమాలు జరిగాయని. సామాజిక ఉద్యమాలకు,రాజకీయ చర్చలకు ప్రముఖమైన ప్రొద్దుటూరు లో జరుగు సీపీఐ జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.కృష్ణమూర్తి, ఎల్.నాగసుబ్బా రెడ్డి,జి. చంద్ర,యన్.వెంకట శివ,సి. సుబ్రమణ్యం, ఎంవి సుబ్బారెడ్డి, ఏవి రమణ, బషీరున్నిస,పి. చంద్ర శేఖర్, వీర శేఖర్,పి.సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

---

# సచివాలయం ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్,:** అన్నమయ్య జిల్లా బి కొత్తకోట పట్టణంలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి గడపగడపకు కార్యక్రమంలో భాగంగా బి కొత్తకోట నాలుగవ వార్డు సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు.ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన యూనిఫామ్ తప్పకుండా వేసుకొని రావాలని, ప్రజలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం గడపగడప కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాల చోరీలపై కేసు నమోదు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బైకుల చోరీపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు రెండోపట్టణ సీఐ మురళీకృష్ణ తెలిపారు.ఇందుకు సంబంధించి సీఐ తెలిపిన వివరాల మేరకు పట్టణంలో గతకొంత కాలంగా ద్విచక్ర వాహనాలు చోరీ కావడంతో బాదితుల ఫిర్యాదు మేరకు శుక్రవారం ఐదు కేసులు నమోదు చేయడం జరిగిందని చెప్పారు.వారం వ్యవధిలో పుంగనూరు రోడ్డుకు చెందిన రాఘవేంద్రకు చెందిన రాయల్ ఎన్ఫీల్డ్,పట్టణంలోని ఆర్ఆర్ వీధిలో ఉండే లక్ష్మికి చెందిన యాక్టీవా, ప్రశాంత నగర్ రెడ్డెమ్మకు చెందిన రాయల్ ఎన్ఫీల్డ్ వాహనలు చోరీకి గురయ్యాయని వాటిపైన కూడా బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మూడు కేసులు ఇదివరకే నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.కాగా ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ద్విచక్ర వాహణాలు చోరీ కావడంతో బాదితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి నట్లు సీఐ ఈదురు బాషా పేర్కొన్నారు.ద్విచక్రవాహనాలను చోరీ చేసిన నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.

# ఘనంగా మునిసిపల్ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక పట్టణము నందు పురపాలక సంఘము వైసీపీ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా జన్మదిన వేడుకలను శుక్రవారం ఉదయం ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ,వైసీపీ కౌన్సిలర్లు, అభిమానులు , ఆయిల్ మిల్ ఖాజా ఇంటివద్దకు చేరుకుని ఆయన్ని పూల మాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో మునిసిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా కేక్ కట్ చేసి ఆయనకు ,అభిమానులకు తినిపించారు.అభిమానులు మునిసిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా కు ఆయన చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం కడపజిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షుడు, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కొనిరెడ్డి ఫౌండేషన్ వద్దకు చేరుకుని అక్కడ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడ భోజనం చేస్తున్నవారితో ఎమ్మెల్సీ,మునిసిపల్ వైస్ చైర్మన్,సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి లు మాటమంతి జరిపారు.తమ ఆప్త మిత్రుడు మునిసిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా జన్మదిన సందర్భంగా 19 వార్డ్ వైసీపీ కౌన్సిలర్ షేక్ మునీర్ జిల్లా ఆస్పత్రి నందు ఉన్న పేషెంట్స్ కు పండ్లు,బ్రెడ్ అందచేశారు.అనంతరం వాత్సల్య చారిటబుల్ ట్రస్ట్ నందు అనాథ పిల్లలకు భోజన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మదర్ సా నందు ఉన్న పిల్లలతో కలిసి మునిసిపల్ వైస్ చైర్మన్ ఖాజా భోజనం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్,ఆయన అన్న ప్రసాద్,వైసీపీ కౌన్సిలర్లు మహమ్మద్ గౌస్, ఐదవ వార్డు వంగనూరు మురళీధర్ రెడ్డి,19-మునీర్, యువ నాయకుడు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి,ప్రసాద్, ,మాజీ ఎంపిటిసి భాస్కర్,మనోహర్,లిబర్టీ గైబుసా, పాలగిరి అహమ్మద్,మహమ్మద్ ఇద్రిస్,ఆయన అనుచరులు,వైసీపీ మైనారిటీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్దఎత్తున తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా రాజకీయ పార్టీ కాదు... రాసలీలల పార్టీ..

- వైసిపి నేతల పేరు చెబితే హడలిపోతున్న మహిళలు
- రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరవు, - వేధింపుల్లో ఆంధ్రప్రదేశ్ 2 వ స్థానం
- మహమ్మద్ షబ్బీర్, రామమునిరెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ పార్టీ కాదని, రాసలీలల పార్టీ అని టిడిపి సీనియర్ నాయకులు మహమ్మద్ షబ్బీర్, మండల కన్వీనర్ రామమునిరెడ్డి ధ్వజ మెత్తారు. శుక్రవారం స్థానిక మిషన్ విశ్వనాథ రెడ్డి వీధిలో ఉన్న టిడిపి కార్యాలయంలో టిడిపి జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బాల స్వామిరెడ్డి, ఉపాధ్యక్షుడు జగన్నాథ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై రోజురోజుకూ దౌర్జన్యా లు, లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయని విమర్శించారు. మహిళల వేధింపుల్లో ఆంధ్ర ప్రదేశ్ 2 వ స్థానంలో ఉందని, మహిళలకు రక్షణ కరువైందని పేర్కొన్నారు. వైసిపి ప్రజాప్రతినిధుల పేరు చెబితే మహిళలు హడ లిపోతున్నట్లు చెప్పారు. వైకాపాకి చెందిన హిందూపురం పార్లమెంటు సభ్యుడు గోరంట్ల మాధవ్ వీడియో కాల్‌లో న్యూడ్ (అశ్లీలం)గా ఓ మహిళతో అసభ్యంగా వ్యవహరించిన తీరు ను చూసి యావత్ మహిళాలోకం నివ్వెరపో యిందని ఘాటుగా స్పందించారు. ఇటువంటి వారికి వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి టిక్కెట్లు ఇచ్చి పార్లమెంటుకు పంపి, అత్యున్నత చట్టసభ గౌరవాన్ని దిగాజార్చర న్నారు. గోరంట్ల మాధవ్ చేసిన గలీజు పనికి రెండు తెలుగు రాష్ట్రాల ఎంపీలు పార్లమెంటు లో సిగ్గుతో తల దించుకోవాల్సిన పరిస్థితి



ఏర్పడిందన్నారు. సభ్య సమాజం తలదించు కునే రీతిలో వ్యవహరించిన గోరంట్ల మాధవ్ పై తక్షణమే అనర్హత వేటు వేయాలని వారు డిమాండ్ చేశారు. గతంలో ప్రస్తుత రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు ఒక మహిళతో అసభ్యంగా మాట్లాడిన ఆడియో టైపులు ప్రజలంతా విన్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే విశాఖ కు చెందిన అప్పటి మంత్రి అవంతి శ్రీనివాస్ వైకాపా మహిళా నేతపై ఫోన్ లో నెరపిన రాసలీలలను కూడా ప్రజలు విన్నారన్నారు. వైకాపా పార్టీలో మంత్రులు, ప్రజాప్రతినిధు లు, శాసనసభ్యు లు అఘాయిత్యాలకు, దౌర్జన్యాలకు, అరాచకా లకు, విధ్వంస విధానాలకు, మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారు ఎక్కువ మంది ఉన్నారని, ప్రజలందరూ గమనిస్తు న్నట్లు తెలిపారు. ఇటువంటి వారిపై ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, వారికి మంత్రి పదవులు ఇచ్చి ప్రోత్సాహిస్తున్నారని విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆర్ వి. రమణ, మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వలీ, బిసి కన్వీనర్ మల్లికార్జున, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి, నాయకులు మహమ్మద్, యాసిన్, ఐటిడిపి ఇన్చార్జి గోటూరు నాగభూషణం పాల్గొన్నారు.

# రాష్ట్రం పరువు తీసిన
# ఎంపీ గోరంట్ల..

- ఇంకా చర్య తీసుకోకపోవడం దురదృష్టకరం..
- పార్టీ పేరును జగన్ మార్చుకుంటే మంచిది..
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్ :** జగన్ పార్టీకి చెందిన హిందూ పురం ఎంపీ గోరంట్ల మాధవ్ నగ్న ప్రదర్శన, వికృత చేష్టలు అసభ్యకరంగా, అశ్లీలంగా, జుగుప్సాకరం గా, సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. గోరంట్ల మాధవ్ గలీజు చేష్టలు రాష్ట్రానికి తలవంపులు తెచ్చిన ట్లు చెప్పారు. జగన్ తన పార్టీ పేరును దిగం బర పార్టీ లేదా కామాంధుల పార్టీ లేదా రాసలీల ల పార్టీగా మా ర్చిస్తే సమంజసం అన్నారు. గోరంట్ల మాధవ్ ట్రాక్ రికార్డంతా నేరపూరితం అటువంటి వ్యక్తి కి ఎంపీ టికెట్ ఇవ్వడం జగన్ చేసిన తొలి తప్పు అని చెప్పారు. ఎంపీ అయిన తర్వాతనైనా మాధవ్ తన ప్రవర్తన మార్చుకోక పోవడం మరోక తప్పు అన్నారు. ఇంత జరిగినా మాధవ్ మీద జగన్ చర్య తీసుకోక పోవడం జగన్ చేసిన పెద్ద తప్పు అని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పటికే చర్య తీసుకోవడంలో ఆలస్య మైందని, వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాల న్నారు. లోక్‌సభ స్పీకర్ గోరంట్ల మాధవ్ పై ఎంపీ గా అనర్హత వేటు వేయాలని కోరారు. ఆవు చేలో వేస్తే దూడ గట్టున వేస్తుందా? అన్నట్లుంది వైకాపా పరిస్థితి అన్నారు. పార్టీ అధ్యక్షుడు పీకుడు భాష మాట్లాడుచుండగా, వైకాపా కు చెందిన మిగతా నాయకులు బూతుల భాష మాట్లాడుతూ అంగాంగన ప్రదర్శన చేస్తున్నట్లు విమర్శిం చారు. వాలంటీర్లను సేవా రత్న, సేవా వజ్ర ఇచ్చినట్లు బూతు రత్న, బూ తు వజ్ర ఇస్తారేమో చూడాలని ధ్వజమెత్తారు. ఏదిఏమైనా వైకాపా పార్టీకి పోగాలం దాపురిం చింది అన్నది నిజం అన్నారు.

# ఎంపీ మాధవ్ వ్యవహారం సిగ్గుచేటు

- టీడీపి రాష్ట్ర కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఎద్దేవా

**కమలాపురం మేజర్ న్యూస్:** వైసీపీ పార్టీ హిందూపురం పార్లమెంట్ సభ్యుడు గోరంట్ల మాధవ్ వ్యవహా రం పార్లమెంటరీ వ్యవస్థకే సిగ్గుచే టని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య దర్శి కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు. మాధవ్ ను వైసీపీ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేస్తే ఆ పార్టీకి బాగుంటుందని ఆయన ఎద్దేవా చేసారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక బాధ్యతాయుత ఎంపీ స్థానంలో ఉండి తాను చేసిన నిర్వాకా నికి చింతించాల్సింది పోయి తెలుగుదేశం పార్టీ నాయకుల పై కొన్ని మీడియా సంస్థలపై నిరాధార ఆరోపణలు చేయడం అతని నీచ మనస్త త్వానికి నిదర్శన మన్నారు. తాను చేసిన అవివేక పనికి వీడియో కాల్‌లో మాట్లా డిన మహిళ కోటి రూపాయలు డిమాండ్ చేయగా 40 లక్షల రూపాయలు ఇస్తానని ఒప్పుకున్న మాధవ్ చివరకి ఆ డబ్బులు కూ డా ఇవ్వక పోవడం తో మీడియా సంస్థలు ఆ మహిళ మీడియా ఆశ్రయించిం దని పుకార్లు షికార్లు చేస్తున్నాయ న్నారు. తన అసమర్థత తో తన స్థాయిని సైతం మరచి తప్పుగా ప్రవర్తించడమే కాకుండా తాను చేసిన నిర్వాకానికి తెలుగుదేశం పార్టీ నాయకులను బూచిగా చూపెట్టడం ఎంత మాత్రం సమం జసమని ఆయన ప్రశ్నించారు. వైసిపి పార్టీలో మహిళ లతో అసభ్యంగా మాట్లాడే వారికి తెలుగు దేశం పార్టీపై పార్టీ నాయకులపై అసత్య పరోపణలు దాడులు చేసే వారికి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవులు ఇతర ఉన్నత పదవులు ఇస్తున్నార న్న ఉద్దేశంతో గోరంట్ల మాధవ్ కూడా అలా



మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ

చేసి ఉండొచ్చనని ఆ పార్టీ వర్గాల వారే పేర్కొంటున్నారన్నారు. గోరంట్ల మాధవ్ ను వైసీపీ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేస్తే ఆ పార్టీకి చాలా మంచి పేరు వస్తుందని ఆయన ఎద్దేవా చేసారు. మహిళా సాధికారత గురించి గొప్పలు చెప్పుకునే వైసిపి ప్రభుత్వం లోని మహిళ మంత్రుల నోర్లు ఇప్పుడు ఎందుకు మూగబో యాయన్నారు గోరంట్ల మాధవ్ వ్యవహారం చూసి ముఖ్యమంత్రి ముసి ముసి నవ్వులు నవ్వుకుంటు శభాష్ అని కూడా మనసులో చెప్పుకుంటునట్లు కొందరు చమత్కరిం చుకుంటున్నారన్నారు ప్రజాస్వామ్య విలువలు ఉన్న ఏ పార్టీ అయినా ఇప్పటికే అటువంటి వ్యవహారంపై తగిన చర్యలు తీసుకొని ఉంటే ఇటువంటి వాటికి వత్తాసు పలికే నాయకత్వం ఉన్న వైసిపి మాధవ్ పై ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోక పోవడం ఆ పార్టీ ఇటువంటి వాటిని సమర్థిస్తుందనడానికి నిదర్శనమన్నారు.

# వైసీపీలో రేపిస్టులకు, నేరస్తులకు అందలం

- కడప పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లింగారెడ్డి




**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** వైసీపీ పార్టీలో నేరస్తులకు రేపిస్టులకు ప్రాథమిక లభిస్తుందని మల్లెల లింగారెడ్డి అన్నారు. శుక్రవారం జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దేవగుడి భూపేష్ రెడ్డి, మల్లెల లింగారెడ్డి లు మాట్లాడుతూ వైసిపి లో నేరస్తులు, రేపిస్టులకే అందలం ఎక్కించారని వైసిపి రాజకీయ పార్టీ కాదు రాసలీలల పార్టీ, ఆర్థిక నేరగాళ్ల నుంచి ఆకు రౌడీల వరకు అందరికీ పునరావాస కేం ద్రంగా వైసిపి మారిందన్నారు. వైసిపి అధ్యక్షు లు జగన్ రెడ్డి స్వతహాగా నేర స్వభావం కల వాడు కాబట్టే ఆ పార్టీ లో నేరస్తులు, రేపిస్టు లు, దొంగలు, ఖూనీకోరులకు ప్రధాన్యతనిచ్చి పదవులు కట్టబెడుతున్నారు. గోరంట్ల మాదవ్ చేసిన గలీజు పనికి పార్లమెంట్ లో మన రెం డు తెలుగు రాష్ట్రాల ఎంపీలు మిగతా రాష్ట్రాల ఎంపీల ముందు సిగ్గుతో తల తలదించుకో వాల్సి వస్తుంది. గోరంట్ల మాధవ్ పై గతం లో 376 ,302,506 సెక్షన్ల కింద కేసుల న్నాయని తెలిసి కూడా ఇలాంటి క్రిమినల్ కి ఎంపీ టిక్కెట్టు ఇచ్చారంటే జగన్ రెడ్డి ని ఏమ నాలి ?వైసిపి రాజకీయ పార్టీ కాదు రాసలీల ల పార్టీ అని, వైసిపి అంటే యువజన శృం గార కామపిశాచుల పార్టీ అని ప్రజలు అనుకుంటున్నారు. బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధులుగా ఉండి మహిళలతో గంట వస్తా వా, అరగంట వస్తావా అంటూ అసభ్యంగా మాట్లాడిన అవంతి శ్రీనివాసరావు, అంబటి రాంబాబులపై చర్యలు తీసుకోకపోగా మంత్రి పదవి కట్టబెట్టారు. మహిళా వాలంటీర్ లను లైంగికంగా వేధించిన జోగి రమేష్ ని కనీసం మందలించకపోగా మంత్రి పదవి కట్టబెట్టా రు. చిత్తూరు జిల్లా మదనపల్లె MLA నవాజ్ బాష నాడు-నేడు ఫోటో ఎక్సిబిషన్‌లో బహిరంగంగా ఓ మహిళా మున్సిపల్ చైర్ పర్సన్‌తో అసభ్యంగా ప్రవర్తించాడు. నాయకులంటే ప్రజలకు ఆ దర్శంగా ఉండా లి, కానీ వైసిపి నేతలు రేపిస్టులకు, మహిళల్ని వేధించే ఆకతాయిలకు ఆదర్శంగా మారారు. మహిళల్ని లైంగికంగా వేధించిన గోరంట్ల మాధవ్ వెంటనే లోక్ సభ స్పీకర్ మాధవ్‌ని బర్తరఫ్ చేయాలి. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమ ణారెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసు లు, జిల్లా ఎస్సీ కార్యదర్శి జయచంద్ర, జిల్లా ముస్లిం కార్యదర్శి సయ్యద్, పాల్గొన్నారు.

## సూర్య
## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనా లు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిద ద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక**
**సూర్య**

అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు
9885404140
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి